10 YEAR ANNIVERSARY 2014 - 2024
పెన్ పవర్
తెలంగాణ రౌండప్
మంగళవారం 7 జనవరి 2025 పేజీలు 8




గాగిల్లాపూర్‌లో స్లాబులతో అక్రమ నిర్మాణం.. ఫైల్‌ఫోటో..

గాగిల్లాపూర్ అక్రమ నిర్మాణంలో తాజాగా పనులు.. ప్రస్తుత ఫోటో..

- దుండిగల్ మున్సిపల్ మల్లంపేట్‌లో అనుమతులు ఉన్న ఐదంస్తుల అక్రమ కట్టడం..
- మల్లంపేట "చీటీ రామారావు" 5 అంతస్తుల భవనానికి సెట్‌బ్యాకుల మినహాయింపు..
- ప్రమాదం సంభవిస్తే తప్పించుకోలేని విధంగా ఉందని పెన్ పవర్ దినపత్రికలో వార్తా కథనం..
- కమిషనర్ కల్వకుంట్ల సత్యనారాయణ, టిపిఎస్ సంజునా ఇష్టానుసారంగా విధులు..

# మనోడే కదా..? వదిలేస్తే పోలా..?

- అక్రమ నిర్మాణదారులు.. అధికారులకు దోస్తులు అయితే..?ఆ కిక్కేవేరు..
- ప్రమాదకరమైన కట్టడాలపై కూడా చర్యలు ఉండవట..?అదేంటో చోద్యం కాకపోతే..!

దుండిగల్ మున్సిపల్ అధికారులు పలుకుబడితో అనుకున్న చోట పోస్టింగ్‌లు సంపాదించి..! సిఫార్సుల సాకుతో అక్రమ కట్టడాలను ప్రోత్సహించి లక్షలు దండుకుంటున్నారని సర్వత్రా ఆరోపణలు వస్తున్నాయి.. మున్సిపల్ పరిధిలో కొత్తవి, పాతవి కలిపి వేలాది అక్రమ నిర్మాణాలు ఉన్నట్లు ఆరోపణలు లేకపోలేదు..! దుండిగల్ మున్సిపాలిటీలో అనుమతులతో పనిలేదు.. అధికారులకు సమర్పించుకునే తాంబూలాన్ని బట్టి చర్యలా..? సహకారమా అనేది నిర్ణయం తీసుకుంటారట..? మరోవైపు ఎవరెన్ని ఫిర్యాదులు చేసినా..! పత్రికల్లో వార్తలు వచ్చినా కమిషనర్, టిపిఎస్ పట్టించుకోరు.. ముడుపులకే ప్రాధాన్యత ఇస్తూ.. ప్రజలను రిస్కులో పెట్టే విధంగా వ్యవహరిస్తున్నారు.. మున్సిపాలిటీ అంటేనే ప్రజలకు పరిపాలన సౌలభ్యం కోసం అందుబాటులో ఉండే కార్యాలయాన్ని ఇలాంటి అధికారులు తమ సొంతం అన్నట్లు వ్యవహరించడం విశేషం.. మున్సిపాలిటీలో అత్యంత ముఖ్యమైన విభాగం "పట్టణ ప్రణాళిక" అయినప్పటికీ ప్రభుత్వ ఖజానాకు వచ్చే ఫీజులు నామమాత్రంగా ఉన్నప్పటికీ.. అంతకి పది రెట్లు అధికారులకు తాంబూలం సమర్పించు కోవడమే అంటూ ఎద్దేవా చేసేవారు ఉన్నారు ..! సెట్‌బ్యాకులు, అదనపు అంతస్తులు, రెసిడెన్షియల్ పర్మిషన్‌తో కమర్షియల్ కాంప్లెక్స్‌లుగా నిర్మించాలంటే కమిషనర్, టిపిఎస్ జాయింట్‌గా సహకరిస్తారట..! చర్యలంటే అదోపెద్ద డ్రామా..మేము కూల్చివేస్తం మీరు ఎదురు తిరగండి.. అధికారుల లోపాయికారి ఒప్పందం వేరే లెవెల్.. వార్తలు వచ్చినా కమిషనర్ కల్వకుంట్ల సత్యనారాయణ, టౌన్‌ప్లానింగ్ అధికారిని సంజునా "డోంట్ కేర్" అంటారు.. ఎంతటి నాయకుడైనా ఫోన్ ఎత్తరని పలువురు ఆరోపిస్తున్నారు.. మీడియా ప్రతినిధులు వివరణకు ఫోన్ చేసినా ఫోన్‌లు ఎత్తరు..! ఎందుకంటే మేడమ్ ముడుపులకే ప్రాధాన్యత ఇస్తారు కాబోలు.. మీడియా ప్రశ్నలకి సమాధానం చెప్పలేకనే ఫోన్‌లు ఎత్తరనే విమర్శలు కూడా ఉన్నాయి.. ఇక మున్సిపాలిటీకి పెద్దదిక్కుగా ఉన్న కమిషనర్ కల్వకుంట్ల సత్యనారాయణ సారు.. కూర్చి కోసమే అన్నట్టు వ్యవహరిస్తున్నారు..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జనవరి 6:


- దుండిగల్ మున్సిపాలిటీలో ఆ ఇద్దరి సహకారంతోనే ప్రమాదకర అక్రమ కట్టడాలు..
- గాగిల్లాపూర్‌లో బీఆర్ఎస్ నేత.. అక్రమ నిర్మాణం.. ప్రమాదకర పేకమేడ..
- దుండిగల్ మున్సిపాలిటీలో "పంచాయతీ" పర్మిషన్ అంటూ బీఆర్ఎస్ నేత అక్రమ కట్టడం..
- 100 గజాల్లో నాలుగు అంతస్తులు కమిషనర్, టిపిఎస్ సహకారం లేకుండా సాధ్యమేనా..?
- టౌన్‌ప్లానింగ్ అధికారి సంజునా దృష్టికి తీసుకెళ్ళినా.. చర్యలు తీసుకోకుండా ముడుపులతో సైలెంట్..?
- ఉత్సవ విగ్రహంలా కమిషనర్ కల్వకుంట్ల సత్యనారాయణ చోద్యం చూస్తున్న వైనం..
- దుండిగల్ మున్సిపాలిటీలో అక్రమ కట్టడాలతో అధికారుల వసూళ్ళ దందా..?
- ఒకరికి మాజీ ముఖ్యమంత్రి..! మరొకరు ప్రస్తుత మంత్రి పలుకుబడితో విధుల నిర్వహణ..?
- మేడ్చల్ జిల్లా లోకల్‌బాడీ అదనపు కలెక్టర్ విధుల్లోనే ఉన్నారా..? లేరా అనే సందేహం..!
- అధికారుల చేతివాటంతో..! దుండిగల్ మున్సిపల్‌లో కుప్పలు తెప్పలుగా ప్రమాదకర కట్టడాలు..
- బీఆర్ఎస్ నేతల అక్రమ నిర్మాణాలంటే కమిషనర్‌కి అమితమైన ప్రేమ.. బంధం అలాంటిది..!



-2లో

మల్లంపేట్ ఖాజిపల్లి రోడ్డులో అక్రమ సెల్లార్‌తో అక్రమ కట్టడం..

## తెలంగాణలో కొత్త ఓటరు జాబితాను విడుదల చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం



- సవరించిన ఓటరు జాబితాను విడుదల చేసిన ఎన్నికల సంఘం
- మొత్తం 3,35,27,925 మంది ఓటర్లు
- 1,66,41,489 మంది పురుష... 1,68,67,735 మంది మహిళా ఓటర్లు
- శేరిలింగంపల్లిలో అత్యధికంగా 7,65,982 మంది ఓటర్లు

-3లో

## ఓల్డ్ సిటీలో ఐటీ టవర్స్ నిర్మిస్తాం

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ ఓల్డ్ సిటీలో ఐటీ టవర్స్ నిర్మిస్తామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. నెహ్రూ జూలాజికల్ జూ పార్క్–ఆరాంఘర్–మధ్య నిర్మించిన హైదరాబాద్ లో రెండో అతిపెద్ద ఫ్లై ఓవర్‌ను 2025, జవనరి 6వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ ఓపెనింగ్ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ అనగానే అందరికి ముందుగా ఓల్డ్ సిటీ గుర్తుకు వస్తుందని.. ఆ తరువాతే సైబరాబాద్ ఇతర ప్రాంతాలు గుర్తుకు వస్తాయన్నారు. మేము నిర్మించిన

-3లో



# మనోడే కదా..? వదిలేస్తే పోలా..?




బౌరంపేట్ ఎస్ఆర్కే వెంచర్‌లో 100 ఫీట్ల రోడ్డుకు రెసిడెన్షియల్ అనుమతులు, కమర్షియల్ నిర్మాణం.. సెల్లార్‌తో, అదనపు అంతస్తులు..



బౌరంపేట్ లహరి గ్రీన్‌పార్క్ లేఅవుట్‌లో రెసిడెన్షియల్ అనుమతులు.. కమర్షియల్ కట్టడం..

## అనుమతులు ఉంటే..! నిబంధనలు అవసరం లేదా..?

దుండిగల్ మున్సిపల్ మల్లంపేట్ ఖాజిపల్లి రోడ్డుకు, ( "స్టిల్ట్+5") పార్కింగ్ 5 అంతస్తులకు రెసిడెన్షియల్ అనుమతులు తీసుకున్న " చీటీ రామారావు" నిబంధనలకి తిలోదకాలు వదులుతూ.. ప్రమాదకరంగా నిర్మాణం చేపడుతుంటే..! కమిషనర్ సత్యనారాయణ, టిపిఎస్ సంజునా దృష్టికి తీసుకెళ్ళినా చర్యలు శూన్యం.. అసలు విషయం ఏమిటంటే అధికారులకి చీటీ రామారావు" చిరకాల మిత్రుడు అని తెలిసింది.. అందుకే వార్తలు వచ్చినా కమిషనర్ స్పందించక పోవడానికి అసలు విషయం బట్టబయలు అయింది..

మల్లంపేట్ ఖాజిపల్లి రోడ్డులో ఉన్న చీటీ రామారావుకి చెందిన సర్వే నెంబర్ 272లో ఉన్న స్థలం సుమారు 1076 గజాల్లో నిర్మాణ అనుమతులు "పార్కింగ్ ప్లస్ 5" అంతస్తులకు పర్మిషన్ తీసుకున్నారు.. అయితే పర్మిషన్‌లో స్పష్టంగా సెట్‌బ్యాకులు మీటర్లలో పేర్కొన్నారు.. స్థలం ఎగుడుదిగుడుగా ఉండటంతో సదరు నిర్మాణ దారుడు సెల్లార్‌గా నిర్మాణం అక్రమంగా చేపడుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.. మరోవైపు సెట్‌బ్యాకులు కూడా పూర్తిగా లేవని స్పష్టమవుతుంది.. అనుమతుల ప్రకారం "ఫ్రంట్ సైడ్ 7.50 (సుమారు 24ఫీట్లు) మీటర్లు..! రేర్ 3.50 (దాదాపు 12 ఫీట్లు) మీటర్లు..! సైడ్-1= 3.64 (12 ఫీట్లు) మీటర్లు..! సైడ్-2=3.56 (12 ఫీట్లు) మీటర్లుగా పేర్కొన్నారు..!

## ప్రమాదాలకు నిలయంగా.. అక్రమ నిర్మాణాలు..

అగ్ని ప్రమాదాలు సంభవిస్తే ఫైర్ సిబ్బంది తిరిగేందుకు వీలుగా సెట్‌బ్యాకులు కేటాయిస్తూ అనుమతులు జారీచేశారు.. అదేవిధంగా అగ్నిమాపక వాహనాలు తిరిగేలా, సిబ్బంది మంటలు ఆర్పడానికి, ప్రమాదంలో ఉన్నవారిని రక్షించేందుకు ఈ నిబంధనలు పాటించాలని చట్టప్రకారం సూచిస్తారు.. కమిషనర్, టౌన్‌ప్లానింగ్ అధికారి ఇద్దరూ మనోళ్ళే అనుకున్నారో ఏమో సదరు నిర్మాణ దారుడు చీటీ రామారావు..! సెట్‌బ్యాకులు లేకపోయినా..! ప్రమాదకరంగా నిర్మిస్తుంటే అధికారులు చోద్యం చూస్తున్నారు..సెట్‌బ్యాకులు లేకపోవడం వలన సదరు నిర్మాణంతో పాటు పక్కనే ఉన్న పలు రెసిడెన్షియల్ భవనాలకు ప్రమాదం చుట్టుకునే అవకాశం ఉంది.. కానీ మల్లంపేట్‌లో ఎక్కడా నిబంధనలు పాటించిన దాఖలాలు లేవని స్థానకులు ఆరోపిస్తున్నారు.. సంబంధిత నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని, బిల్డర్‌పై కేసులు నమోదు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు..

## గాగిల్లాపూర్‌లో అగ్గిపెట్టెను తలపించే అక్రమ కట్టడం..

దుండిగల్ మున్సిపాలిటీ గాగిల్లాపూర్ చౌరస్తా సమీపంలో ఉన్న "డ్రీమ్‌వన్" వెంచర్ కమాన్ పక్కనే నర్సాపూర్ హైవేను ఆనుకుని ఓ బీఆర్ఎస్ నాయకుడు సుమారు 100 గజాల్లో ఎలాంటి అనుమతులు తీసుకోకుండా "పార్కింగ్ ప్లస్ 4" అంతస్తులకి నాలుగేళ్ల క్రితమే పిల్లర్‌లు, స్లాబులను నిర్మించారు.. అదికూడా డ్రీమ్‌వన్‌లో ఓ అక్రమ నిర్మాణ దారుడి సౌజన్యంతో నిర్మించినట్లు సమాచారం.. ఇదిలా ఉంటే అనుమతుల్లేని ఈ అక్రమ నిర్మాణం మూడేళ్ళు గడిచిన తర్వాత తాజాగా శరవేగంగా పనులు చేపట్టడం విశేషం..100 గజాల్లో "పార్కింగ్ ప్లస్ 2" అంతస్తులకి మించి నిర్మించకూడాదు.. కానీ రిక్టర్ స్కేల్‌పై చిన్నపాటి భూకంపాలు సంభవించినా కూలిపోయే ప్రమాదం ఉంటుంది.. బిల్డింగ్ చూస్తేనే తెలుస్తుంది.. పేకమేడలా ప్రమాదకరంగా ఉంది.. అయితే కమిషనర్ కల్వకుంట్ల సత్యనారాయణ, టౌన్‌ప్లానింగ్ అధికారి సంజునా దృష్టికి తీసుకెళ్ళినా చర్యలు లేవు.. ఈ ఇద్దరు మున్సిపల్ అధికారులు ఎందుకు విధుల్లో ఉన్నారో కానీ అక్రమ నిర్మాణాలని ప్రోత్సహించడంలో దిట్ట.. ఊరికెనే ఏమి కాదుట..! తాంబూలం తప్పదట..! ఇదీ దుండిగల్ మున్సిపల్ అధికారుల నిర్వాహకం.

- మొదటి పేజీ తరువాయి

అనుమతులు ఉన్నప్పటికీ..! నిబంధనలు (సెట్‌బ్యాకులు) పాటించలేదని 684 గజాల్లో నిర్మించిన మాదాపూర్ అయ్యప్ప సొసైటీలో మొన్న ఆదివారం "హైడ్రా" దూకుడు పెంచి కమిషనర్ ఏ.వి.రంగనాథ్ ఐపీఎస్ ఆదేశాలతో ఓ భారీ అక్రమ నిర్మాణాన్ని నేలమట్టం చేసినప్పటికీ.. దుండిగల్ మున్సిపల్ అధికారుల్లో మార్పు రాకపోవడం గమనార్హం.. మరోవైపు మల్లంపేట్, బౌరంపేట్, గాగిల్లాపూర్‌లో భారీ అక్ర నిర్మాణాలకు అధికారులు బరితెగించి సహకరించడం పలు విమర్శలకు తావిస్తోంది.. దుండిగల్ కమిషనర్ కల్వకుంట్ల సత్యనారాయణ, టిపిఎస్ సంజునా ఇద్దరూ పలుకుబడితో విధులు నిర్వర్తిస్తున్నారని.. స్థానిక నేతలు ఆరోపణలు ఉన్నాయి.. ఓ అక్రమ కట్టడం కూల్చివేతలో అధికారపార్టీ నేత ఫోన్ చేశాడని 5 నిమిషాల్లో ఓ మంత్రితో ఫోన్ చేయించి నోరు మూయించినట్లు సమాచారం.. చర్యలు చేపట్టడం మంచిదే గర్వించదగిన విషయమే..! కానీ చీటీ రామారావు అక్రమ కట్టడంపై చర్యలు ఎందుకులేవు..? బౌరంపేట్ లహరీ గ్రీన్‌పార్క్ లేఅవుట్‌లో రెసిడెన్షియల్ అనుమతులతో కమర్షియల్ నిర్మాణానికి "ఆక్యుపెన్సీ సర్టిఫికేట్" ఎలా జారీచేశారు..? బౌరంపేట్ ఎస్ఆర్కే వెంచర్‌లోని నరసింహారెడ్డి అండ్ అదర్స్ అపార్ట్‌మెంట్ నిర్మాణానికి 100 ఫీట్ల రోడ్డుకు రెసిడెన్షియల్ అనుమతులు ఎలా ఇచ్చారు..? రోడ్డు ఎఫెక్ట్‌లో ఉన్నప్పటికీ, సెట్‌బ్యాకులు లేకున్నా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు..? బౌరంపేట్‌లో కూల్చివేసిన అక్రమ షెడ్డు ఎలా పూర్తయింది..? ముడుపులు పుచ్చుకున్నారా..? లేక మనోడే కదా..! వదిలేస్తే పోలా..! అనుకుంటున్నారా..? దుండిగల్ మున్సిపాలిటీలోని అక్రమ నిర్మాణాలపై హైడ్రా అధికారులు దృష్టి సారించంకపోతే భవిష్యత్తు ప్రమాదాలకు పునాదులు వేసినట్టే.. తస్మాత్ జాగ్రత్త..

## తెలంగాణలో కొత్త ఓటరు జాబితాను విడుదల చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం

హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణలో సవరించిన ఓటరు జాబితాను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. రాష్ట్రంలో మొత్తం 3,35,27,925 మంది ఓటర్లు ఉన్నారు. 1,66,41,489 మంది పురుష ఓటర్లు... 1,68,67,735 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. ఈ జాబితా ప్రకారం 2,829 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు. ఇందులో 18 నుంచి 19 సంవత్సరాల వయస్సు ఉన్న ఓటర్లు 5,45,026 మంది... 85 సంవత్సరాల పైబడిన వారు 2,22,091 మంది ఉన్నారు. ఎన్నారై ఓటర్లు 3,591... ప్రత్యేక ప్రతిభావంతులు 5,26,993 మంది ఉన్నారు. ఇక శేరిలింగంపల్లిలో అత్యధికంగా 7,65,982 మంది ఓటర్లు ఉండగా, భద్రాచలంలో 1,54,134 మంది ఓటర్లు ఉన్నారు.

## ఓల్డ్ సిటీలో ఐటీ టవర్స్ నిర్మిస్తాం: మంత్రి శ్రీధర్ బాబు

- మొదటి పేజీ తరువాయి

ఫ్లై ఓవర్ రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నాడని కొందరు బీఆర్ఎస్ వాళ్లు అంటున్నారు.. కానీ మేము వచ్చిన తరువాతే సరైన సమయానికి నిధులు విడుదల చేసి ఫ్లై ఓవర్ పనులు పూర్తి చేశామని కౌంటర్ ఇచ్చారు. ఓల్డ్ సిటీ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు.

## బీజేపీ, కాంగ్రెస్ లకు కూడా గ్రీన్ కో ఎన్నికల బాండ్లను ఇచ్చింది: కేటీఆర్


- ఫార్ములా ఈ-కార్ రేసును నిర్వహించిన గ్రీన్ కో
- రూ. 41 కోట్లను బీఆర్ఎస్ కు చెల్లించిందన్న తెలంగాణ ప్రభుత్వం
- పార్లమెంట్ ఆమోదించిన బాండ్లను అవినీతి అని ఎలా చెబుతారన్న కేటీఆర్



హైదరాబాద్ పెన్ పవర్:ఫార్ములా ఈ-కార్ రేసును నిర్వహించిన గ్రీన్ కో సంస్థ నుంచి బీఆర్ఎస్ పార్టీకి కోట్ల రూపాయల లబ్ధి చేకూరిందని తెలంగాణ ప్రభుత్వం ఆరోపించిన సంగతి తెలిసిందే. ఎన్నికల బాండ్ల ద్వారా రూ. 41 కోట్లను బీఆర్ఎస్ పార్టీకి చెల్లించినట్టు తెలిపింది. క్విడ్ ప్రోకోగా ఈ వ్యవహారాన్ని పేర్కొంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందిస్తూ... 2022లో ఎన్నికల బాండ్లను గ్రీన్ కో ఇచ్చిందని... 2023లో ఫార్ములా ఈ-రేసు జరిగిందని చెప్పారు. ఈ కేసు కారణంగా గ్రీన్ కో నష్టపోయిందని... అందుకే ఆ మరుసటి ఏడాది స్పాన్సర్ షిప్ నుంచి తప్పుకుందని తెలిపారు. ఇది క్విడ్ ప్రోకో ఎలా అవుతుందని ప్రశ్నించారు. పార్లమెంట్ ఆమోదించిన బాండ్లను అవినీతి అని ఎలా చెబుతారని అడిగారు. దేశ వ్యాప్తంగా అన్ని పార్టీలకు వచ్చిన బాండ్లపై చర్చకు సిద్ధమని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తమ పార్టీపై దుష్ప్రచారం చేస్తోందని మండిపడ్డారు.

# కైసర్ నగర్‌లో.. మౌలిక వసతులు కల్పించండి..

### గాజులరామారం సర్కిల్-26 ఉప కమిషనర్‌కి ఆకుల సతీష్ ఆధ్వర్యంలో ఫిర్యాదు..




గాజులరామారం డిప్యూటీ కమిషనర్‌కి ఫిర్యాదు చేస్తున్న కైసర్‌నగర్ వాసులు

**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, జనవరి 6:** కుత్బుల్లాపూర్ అసెంబ్లీ పరిధిలోని గాజులరామారం 125 డివిజన్, కైసర్ నగర్‌లో ప్రజలకు కనీస వసతులు రోడ్లు, డ్రైనేజీ, త్రాగునీరు, శానిటేషన్, ఎలక్ట్రిషన్ వైకుంఠధామం వంటి మౌలిక వసతులు తక్షణమే కల్పించాలని..! గాజులరామారా%శీ% సర్కిల్-25 డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డికి ఫిర్యాదు చేశారు.. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, చంద్రశేఖర్, ఆకుల సతీష్ ఆధ్వర్యంలో కైసర్ నగర్ సమస్యలపై దరఖాస్తును అందజేశారు.. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ 2023 ఎన్నికల సందర్భంగా ప్రస్తుత బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గత అసెంబ్లీ ఎన్నకల్లో ప్రచారంలో భాగంగా, కైసర్‌నగర్ ఎల్లమ్మ ఆలయంలో అమ్మవారిపై ప్రమాణం చేసి దత్తత తీసుకుంటున్నాను అంటూ హామీలు ఇచ్చిన ఎమ్మెల్యే కే.పి.వివేకానంద..! గెలిచాక సంవత్సరం గడిచిన కనీసం కైసర్ నగర్ మొహం చూడలేదని ఆరోపించారు.. ప్రజలు మౌలిక వసతులు లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే యుద్ధ ప్రాతిపదికన 75 గల్లీలలో బీటీ రోడ్లు, రోజు విడిచి రోజు త్రాగునీరు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, విద్యుత్ స్తంభాలు, విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.. హిందూ వైకుంఠధామంలో కనీస అవసరాలు కల్పించాలని కోరారు.. డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి స్పందిస్తూ మున్సిపల్ పరిధిలోని ముఖ్యమైన రోడ్లు విద్యుత్ స్తంభాలు వైకుంఠధామం పలు సమస్యలు పరిష్కరిస్తామని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో నల్ల జయశంకర్, అమలేశ్వరి, అరుణ్ రావు, కుమార్ గౌడ్, పాండు తదితరులు పాల్గొన్నారు

# డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు పూర్తిచేసి.. అర్హులకు కేటాయించాలి..

### మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో ఆకుల సతీష్ ఫిర్యాదు..






**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జనవరి 6:** దుండిగల్ గండిమైసమ్మ మండల పరిధిలోని, బౌరంపేట్, దుండిగల్, గాగిల్లాపూర్‌లోని అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్‌ల నిర్మాణాలను, మధ్యలోనే నిలిచి పోయినందున, తక్షణమే నిధుల కేటాయించి, నిర్మాణం చేపట్టాలని, అర్హులైన లబ్ధిదారులకు కేటాయించాలని సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ఆకుల సతీష్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ అసెంబ్లీ, దుండిగల్ మండలం పరిధిలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు బోరంపేటలో 1640 ప్లాట్లు రూ. 120 కోట్ల వ్యయంతో..! గాగిల్లాపూర్‌లో ఫస్ట్ ఫేజ్ 560 ఇండ్లు..! సెకండ్ ఫేజ్ 640 ప్లాట్లు రూ. 90 కోట్ల వ్యయంతో..! దుండిగల్‌లో ఫేజ్ 2 లో 864 ప్లాట్లు రూ.64 కోట్ల వ్యయంతో..! 2019 సంవత్సరంలో ప్రారంభించి 50 శాతం పనులు పూర్తి చేశారు.. మిగిలిన నిధుల గత బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నిర్లక్ష్యం వహించి నిధులు మంజూరు చేయలేక పోయారని సతీష్ ఆరోపించారు..దీంతో అర్హులైన పేదలకు గూడు దొరికే అవకాశాన్ని కోల్పోయారని అన్నారు.. ఇంటి అద్దెలు కట్టలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సతీష్ వివరించారు.. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ప్రధానమంత్రి ఆవాస యోజన పథకం సాకారంతో రాష్ట్ర ప్రభుత్వం వాటాతో నిర్మాణమైన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం అసమర్థత వైఖరి అవలంబించి, పేదలకు అన్యాయం చేసిందని ఆరోపించారు.. తక్షణమే ఈ మూడు ప్రదేశాల్లో డబుల్ బెడ్రూంలో నిర్మాణ దశలను పరిశీలించాలని, నిర్మాణానికి కావాల్సిన నిధులు కేటాయించే విధంగా ప్రభుత్వానికి విన్నవించి అవసరమైన నిధులు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంత చేసే విధంగా హౌసింగ్ బోర్డ్ అధికారులకు సూచనలు ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, అరుణ్ రావు, ఆంజనేయులు, జయశంకర్, చందు, కుమార్ గౌడ్, పాండు తదితరులు పాల్గొన్నారు..

# ఐదుగురు సీఎంలు చేయని పని రేవంత్ రెడ్డి చేస్తుండు

**ఓల్డ్‌సిటీ వరకు మెట్రో రావడం సంతోషకరం**

**నాలుగేండ్లలో పనుల్ని కంప్లీట్‌చేయండి**

**ఎంపీ అసదుద్దీన్‌ఓవైసీ**



**హైదరాబాద్ పెన్ పవర్:** ఎంజీబీఎస్ నుండి చంద్రయాన్ గుట్ట వరకు మెట్రో రైలు రావడం చాలా సంతోషకరమని, ఇప్పటివరకు ఐదుగురు సీఎం వచ్చిన ఎవరూ చేయలేని పని రేవంత్‌రెడ్డి చేస్తున్నారని హైదరాబాద్‌ఎంపీ అసదుద్దీన్‌ఒవైసీ అన్నారు. గత ప్రభుత్వాలు మెట్రోను ఇక్కడి వరకు విస్తరించాలని కనీసం ఇంట్రెస్ట్ కూడా చూపించలేదన్నారు. హైదరాబాద్‌కలెక్టరేట్ లో మెట్రో రెండో దశలోని కారిడార్6 విస్తరణలో భాగంగా భూములు కోల్పోయిన 40 మంది నిర్వాసితులకు మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డితో కలిసి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాధితులకు మెట్రో స్టేషన్‌వద్ద వ్యాపారం చేసుకునే అవకాశం కల్పించాలన్నారు. రూ. 741 కోట్లతో ఎంజీబీఎస్‌నుంచి చాంద్రాయణగుట్ట వరకు 7.5 కిలోమీటర్ల మెట్రో విస్తరణ జరుగుతుందన్నారు. యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టి నాలుగేండ్లలో పూర్తి చేయాలన్నారు. టూరిజం ఉన్న చోట స్కై వాక్‌కట్టాలన్నారు.

## అల్లు అర్జున్ కు మరోసారి నోటీసులు ఇచ్చిన రాంగోపాల్ పేట పోలీసులు

- కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్
- పరామర్శించేందుకు రావాలనుకుంటే తమ సమాచారం ఇవ్వాలన్న పోలీసులు
- గీతా ఆర్ట్స్ కార్యాలయంలో నోటీసులు ఇచ్చన పోలీసులు



**హైదరాబాద్ పెన్ పవర్:**సినీ నటుడు అల్లు అర్జున్ కు రాంగోపాల్ పేట పోలీసులు మరోసారి నోటీసులు ఇచ్చారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో గాయపడి చికిత్స పొందుతున్న శ్రీతేజ్ ను చూసేందుకు కిమ్స్ ఆసుపత్రికి ఎప్పుడు రావాలనుకున్నా తమకు ముందస్తు సమాచారం ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ మేరకు గీతా ఆర్ట్స్ కార్యాలయానికి వెళ్లి నోటీసులు అందించారు. నిన్న కూడా అల్లు అర్జున్ కు రాంగోపాల్ పేట్ పోలీసులు నోటీసులు ఇచ్చారు. శ్రీతేజ్ ను పరామర్శించేందుకు రావద్దని నోటీసుల్లో పేర్కొన్నారు. ఆసుపత్రికి అల్లు అర్జున్ వస్తున్నారనే సమాచారంతో ఈ నోటీసులు ఇచ్చారు. కోర్టు ఇచ్చిన బెయిల్ షరతులను కచ్చితంగా పాటించాలని సూచించారు. ఏదైనా జరిగితే అల్లు అర్జున్ బాధ్యత వహించాల్సి ఉంటుందని చెప్పారు. పరామర్శకు రావాలనుకున్నప్పుడు తమ సూచనలను పాటించాలని పేర్కొన్నారు.

# సుప్రీం కోర్టును ఆశ్రయించిన సినీ నటుడు మోహన్ బాబు



**హైదరాబాద్ పెన్ పవర్:**టాలీవుడ్ ప్రముఖ హీరో మంచు మోహన్ బాబు తెలంగాణ హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టుకు వెళ్లారు. జర్నలిస్ట్ పై దాడి కేసులో ఆయనకు ముందస్తు బెయిల్ ఇవ్వడానికి తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. దీంతో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో మోహన్ బాబు పిటిషన్ వేశారు.

సోమవారం జనవరి 6న మోహన్ బాబు పిటిషన్‌పై విచారణ జరగనుంది. 'తన వయసు 78 ఏళ్లని, గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నానని.. అందుచేత తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని" మోహన్ బాబు వేసిన పిటిషన్‌లో పేర్కొన్నారు. దీంతో మోహన్ బాబుకి సుప్రీంకోర్టు ఎలాంటి తీర్పు ఇవ్వనుందనే ఉత్కంఠ నెలకొంది. అయితే, మోహన్ బాబు ఆరోగ్య దృష్ట్యా సుప్రీం కోర్టు నుంచి సానుకూల తీర్పు వస్తుందనే ఆశాభావం కనిపిస్తోంది.

**అసలేం జరిగిందంటే..?**

మంచు ఫ్యామిలీలో గొడవలు జరుగుతోన్న విషయం తెలిసిందే. మోహన్ బాబుకు ఆయన చిన్న కుమారుడు మంచు మనోజ్‌కు మధ్య విభేదాలు నెలకొన్నాయి. ఈ క్రమంలోనే 2024 డిసెంబర్ 10వ తేదీన హైదరాబాద్ శివారు జల్‌పల్లిలోని మోహన్ బాబు ఇంటికి మనోజ్ వెళ్లాడు. మనోజ్‌ను ఇంట్లోకి రానివ్వకుండా మోహన్ బాబు సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకున్నారు. ఆగ్రహానికి గురైన మనోజ్ గేట్లు బలవంతంగా తోసుకుని ఇంట్లోకి వెళ్లాడు. దీంతో మోహన్ బాబు నివాసంలో ఉద్రిక్త నెలకొంది. ఈ క్రమంలో మోహన్ బాబు ఇంట్లో జరుగుతోన్న ఈ పరిణామాలను కవరేజ్ చేసేందుకు వెళ్లిన మీడియాపై మోహన్ బాబు చిందులు తొక్కాడు. విచక్షణ కోల్పోయి ఏకంగా జర్నలిస్టుపై దాడి చేశాడు మోహన్ బాబు. రిపోర్టర్ చేతిలోని మైక్ ను లాక్కొని దాడి చేశాడు. ఈ ఘటనలో రిపోర్టర్ తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. జర్నలిస్టుపై మోహన్ బాబు దాడి ఘటన రాష్ట్రంలో తీవ్ర దుమారం రేపింది. ఈ క్రమంలోనే బాధిత జర్నలిస్ట్ ఫిర్యాదు మేరకు పోలీసులు మోహన్ బాబు అటెంప్ట్ మర్డర్ కేసు నమోదు చేశారు. దీంతో మోహన్ బాబు హైకోర్టును ఆశ్రయించాడు. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ పిటిషన్ దాఖలు చేశాడు. ఈ పిటిషన్ పై విచారణ చేపట్టిన హైకోర్టు.. మోహన్ బాబు అభ్యర్థనను తిరస్కరించింది. ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. ఇక తాజాగా మోహన్ బాబు ముందస్తు బెయిల్ కోసం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

# పంటల బీమా పథకం పొడిగింపు



**హైదరాబాద్ పెన్ పవర్:**వ్యవసాయానికి కీలకమైన డై అమోనియం ఫాస్ఫేట్(డీఏపీ) ఎరువుపై అదనపు రాయితీ కింద రూ.3 వేల 850 కోట్ల వరకు వన్‌టైం ప్యాకేజీగా ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దీని ప్రకారం రైతులకు 50 కిలోల డీఏపీ బస్తా రూ.1350కే అందుబాటులో ఉంటుంది. అంతర్జాతీయ మార్కెట్‌లో పెరిగిన ధరల భారం రైతులపై పడకుండా రాయితీ రూపంలో ప్రభుత్వం భరించనున్నది. 2025, జనవరి 1 నుంచి మొదలై తదుపరి ఉత్తర్వుల ఇచ్చే వరకు అమల్లో ఉంటుంది. ఇదివరకు ప్రకటించిన రూ.2 వేల 675 కోట్ల రాయితీ 2024, డిసెంబర్ 31తో ముగిసింది. ప్రధాన మంత్రి పంటల బీమా పథకం(పీఎంఎఫ్‌బీవై), పునర్వ్యవస్థీకృత వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం(ఆర్‌డబ్ల్యూబీసీఐఎస్) అమలును 15వ ఆర్థిక సంఘం పదవీకాలానికి అనుగుణంగా కొనసాగించేందుకూ క్యాబినెట్ అంగీకరించింది. ఇందుకోసం 2021%-%22 నుంచి 2024%-%25 మధ్యకాలానికి రూ.66 వేల 550 కోట్లు కేటాయించింది. ఈ పథకం అమలు చేస్తోన్న రాష్ట్రాల్లో పండించే పంటలకు ప్రకృతి వైపరీత్యాల నుంచి రక్షణ కల్పించడానికి వీలవుతుంది.

**నవకల్పనలు, సాంకేతిక నిధి**

పంటల బీమా పథకం అమలులో పారదర్శకత పెంచి క్లెయిమ్‌ల పరిష్కారాన్ని వేగవంతం చేసేందుకు రూ.824.77 కోట్లతో నవకల్పనలు, సాంకేతిక నిధి ఏర్పాటు చేయడానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీని ద్వారా కొత్త సాంకేతిక అంశాలను జోడించడంతోపాటు పరిశోధన, అభివృద్ధి అధ్యయనాలు చేపడుతారు. పంట ఉత్పత్తిని అంచనా వేయడానికి సాంకేతికత వాడుకతో దిగుబడి అంచనా వేసే వ్యవస్థ(ఈల్డ్ ఎస్టిమేషన్ సిస్టమ్ యూజింగ్ టెక్నాలజీ ఎస్%-%టెక్) ద్వారా రిమోట్ సెన్సింగ్ సాంకేతికతను ఉపయోగిస్తారు. ప్రస్తుతం ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆంధ్రప్రదేశ్, అస్సాం, హర్యానా, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలు ఉపయోగిస్తున్నాయి. త్వరగా మిగతా రాష్ట్రాలను కూడా దీని పరిధిలోకి తీసుకువస్తారు.

**వాతావరణ సమాచారం, గణాంకాల వ్యవస్థ**

మండల స్థాయిలో ఆటోమేటిక్ వాతావరణ కేంద్రాలు, పంచాయతీ స్థాయిలో ఆటోమేటిక్ వర్షమానినిల ఏర్పాటు కోసం వాతావరణ సమాచారం, గణాంకాల వ్యవస్థ అమల్లోకి తీసుకురానున్నారు. దీనివల్ల వాతావరణ వివరాల సేకరణ వేగంగా పూర్తవుతుంది. ప్రస్తుతం దీనిని అమలుచేసే దిశగా కేరళ, యూపీ, హిమాచల్ ప్రదేశ్, పుదుచ్చేరి, అస్సాం, ఒడిశా, కర్ణాటక, ఉత్తరాఖండ్, రాజస్థాన్‌రాష్ట్రాలు చర్యలు తీసుకుంటున్నాయి. ఈ సాంకేతికతను వేగంగా అందిపుచ్చుకునేలా మిగిలిన రాష్ట్రాలను కూడా ప్రోత్సహిస్తారు. 2024%-%25లో ఈ విధానాన్ని అమలుచేసిన రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం 90: 10 నిష్పత్తిలో నిధులు ఇవ్వనున్నది.

# కేటీఆర్ న్యాయవాదిని తీసుకు వెళతానంటే ఏసీబీ వాళ్లు ఎందుకు డ్రామా చేశారు?: క్రిశాంక్

**హైదరాబాద్ పెన్ పవర్:**ఫార్ములా ఈ-రేస్ కేసులో ఏసీబీ అధికారులు సుప్రీంకోర్టు తీర్పును ఉల్లంఘించారని బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తొక్కుడు బిళ్ల ఆడుకునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఫార్ములా ఈ-రేస్ గురించి ఏం తెలుసునని ఎద్దేవా చేశారు. ఈరోజు క్రిశాంక్ మీడియాతో మాట్లాడుతూ... సుప్రీంకోర్టు గైడ్ లైన్స్ ప్రకారం ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిని విచారణకు పిలిచినప్పుడు న్యాయవాది పక్కన ఉండవచ్చన్నారు. న్యాయవాదిని తీసుకువెళతానని కేటీఆర్ అంటే ఏసీబీ వాళ్లు ఎందుకు డ్రామా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కేటీఆర్ తన వెంట న్యాయవాదిని తీసుకువెళ్లవచ్చన్నారు. కేటీఆర్ న్యాయవాదిని తీసుకొని వెళ్లకుంటే లగచర్ల ఘటనలో పట్నం నరేందర్ రెడ్డి వ్యవహారంలాగే తమకు నచ్చిన స్టేట్‌మెంట్ రాసుకుంటారన్నారు. కేటీఆర్ విచారణకు సహకరించడం లేదని కూడా కోర్టుకు చెప్పే అవకాశం ఉంటుందని అనుమానం వ్యక్తం చేశారు. ఈ కేసులో అసలు క్రిమినల్ వ్యవహారం ఎక్కడ ఉందని ప్రశ్నించారు.

ఫార్ములా ఈ-కార్ రేసింగ్‌ను ఇక్కడకు తీసుకురావడమే కేటీఆర్ చేసిన తప్పా? అని నిలదీశారు. కశ్మీర్‌కు మోటార్ స్పోర్ట్స్ తీసుకువచ్చామని ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్ షా చాలా గొప్పగా చెప్పుకున్నారని తెలిపారు. వాళ్లకు గొప్ప అయింది మనకు కాకుండా పోతుందా? అని ప్రశ్నించారు. హైదరాబాద్‌కు మొదటిసారి ఫార్ములా ఈ-రేస్ రావడం చాలా గొప్ప విషయమన్నారు. రేవంత్ రెడ్డి ఒక్క కంపెనీని కూడా తీసుకురాలేదని, అందుకే ఆయన పేరును ఎవరూ గుర్తుకు పెట్టుకోరన్నారు. రేవంత్ రెడ్డి గొప్ప నటుడని, చాలా బాగా అబద్ధాలు చెబుతాడని విమర్శించారు.

# తరచు టెన్షన్ పడుతున్నారా.. లైఫ్ స్టైల్ మారాల్సిందే..!



**హైదరాబాద్ పెన్ పవర్:**కొత్త ఏడాదిలో ఏదో సాధించాలన్న ప్రణాళిక సిద్ధమైపోయింది. పాత ఏడాదిలో సాధించాలనుకున్న పనులెన్నో పెండింగ్లో ఉండిపోయాయ్.. పాత బాధలు దించుకోకుండానే కొత్త బాధలు రెడీగా ఉన్నాయి. ఈ మోయలేని బరువే మన మెదడుని ఒత్తిడితో చిత్తుచేస్తోంది. కలల కనండి. ఆ కలలు సాధించుకునే ప్రయత్నంలో స్ట్రెస్ ని దరిచేరనీయకండి. లైట్ గా తీసుకున్నారే హైపర్ టెన్షన్ని ఆహ్వానించినట్లే.. అది గుండెల్ని పిండేస్తుందిపాతికేళ్లు నిండని వాళ్లకు కూడా గుండె పోటు వస్తోంది.ఈ మాట విని చాలా మంది ఆశ్చర్యపోతున్నారు. కానీ అంత చిన్న వయసులో గుండెను కబళించే అవకాశం ఎవరిచ్చారో ఆలోచించరు. ఇది తెలియకనే ఏటా లక్షలాది మంది మరణిస్తున్నారు. మన దేశంలో ఏటా సంభవిస్తున్న మరణాల్లో 10.8 శాతం మరణాలకు కారణం హైపర్ టెన్షన్. భారతీయుల అకాల మరణాలకు ప్రధానమైన కారణం హైపర్ టెన్షన్ (అధిక రక్తపోటు) ని ఐసీఎంఆర్ లెక్కలు చెబుతున్నాయి.

### ముగ్గురిలో ఒకరికి

హైపర్ టెన్షన్ మూలంగా బీపీ, షుగర్, గుండె జబ్బులు, కోపం, మతిమరుపు వంటి సమస్యలెన్నో చుట్టిముట్టి ముప్పు తిప్పలు పెడతాయి. ఈ దీర్ఘకాలిక సమస్య గుండె కవాటాలో రక్తప్రసరణను మెదడు రక్త నాణాల్లో రక్త ప్రసరణకు ఆటంకం కలిగిస్తుంది. వీటివల్ల ప్రాణాంతకమైన బ్రెయిన్ స్ట్రోక్, హార్ట్ స్ట్రోక్ వస్తుంది. హార్ట్ స్ట్రో క్, బ్రెయిన్ స్టోక్ లలో హైపర్ టెన్షన్ వల్ల వచ్చేవి 29 శాతం.

### వయసు తగ్గుతోంది

అధిక రక్తపోటు... అంటే .. హై బీపీ అని పిలిచే ఈ హైపర్ టెన్షన్ ఒకప్పుడు పెద్దలకు మాత్రమే వచ్చే జబ్బుగా ఉండేది.

కానీ ఇప్పుడు వయసుని తగ్గించుకుంటూ చిన్నవాళ్లనూ వేధిస్తోంది. కారణం చిన్న వయసులోనే ఉద్యోగాలు, వ్యాపారాలు, పెద్ద బాధ్యతలు తలకెత్తుకోవడమే. ఈ భాధ్యతల వల్ల తలెత్తే మానసిక ఒత్తిడిని ఎదుర్కొనే అనుభవం లేక, హైపర్ టెన్షన్ ని గుర్తించక చిన్న వయసులోనే గుండె పోటు మరణాలు సంభవిస్తున్నాయి. సమస్య ఇంత భయంకరంగా ఉన్న అవగాహన, ఆచరణతో ఈ సమస్యను అధిగమించవచ్చు. కానీ అవగాహనా లోపమే నిండు ప్రాణాలు తీస్తోంది.

### అటెన్షన్

ప్రతి పనికీ ఓడెడ్ లైన్ ఉంటుంది. ఆ టైమ్ దగ్గర పడుతున్నా కొద్దీ గుండెవేగం పుంజుకుంటుంది. ఎక్కువగా పని చేయాల్సిన అవసరం పెరుగుతున్నా కొద్దీ పనిచేయలేని స్థితికి చేరడంతో చేతులెత్తేస్తాం. ఇంకా ఎక్కువగా నష్టపోతాం. చేసే సామర్థ్యం ఉన్నా వెంటాడే సమయం, అవుతుందో లేదో అన్న సందేహం మనసుని భయపెడుతుంది. ఈ మానసిక ఒత్తిడి ఎక్కువగా నష్టం చేస్తుంది. పోషకాహార లోపం, బ్యాక్టీరియా, వైరస్ లు రోగాలకు కారణమనుకుంటాం కానీ వీటికన్నా ప్రాణాంతకమైన రోగం హైపర్ టెన్షన్.. ఇది కంటికి కనిపించదు. మనలో ఉన్నా... ఉన్నట్లనిపించదు. ప్రతి ఒక్కరిలో ఎప్పుడో ఒకప్పుడు నిద్ర లేస్తూనే ఉంటుంది. నాలో లేదు. నాకేం కాదని నిర్లక్ష్యం చేయకుండా. అవగాహనతో ఉంటే సైలెన్స్ కిల్లర్ సైడై పోతుంది.

### తగ్గాల్సిందే

హైపర్ టెన్షన్ కు ఆహారానికే సంబంధం ఉంటే, హైపన్షన్ వల్ల రక్తప్రసరణ, గుండెపోటు సమస్యలను పెంచే అదనపు కారణాలు కూడా శరీరంలో ఉంటాయి. అవన్నీ కలిసి హఠాత్తుగా గుండె, మెదడుని స్తంభింపజేస్తాయి. ఈ ప్రాణాపాయస్థితి ముందస్తుగా ఏ లక్షణాలూ లేకుండా వస్తుంది. కాబట్టి ముందు జాగ్రత్తగా ఉండటమే దీనికి సరైన మందు హైపర్ టెన్షన్. టెన్షన్ వున్నవాళ్లు, ఈ రెండూ రాకూడదనుకునే వాళ్లూ ఉప్పు, వేగించిన ఆహారం, కొవ్వు పదార్థాలు పంచదార ఉన్న ఆహారం, నూనెలు, గుడ్లు, మాంసం, కొవ్వులు నూనె గింజలు కాఫీలు, నెమ్మదిగా తగ్గించాలి. ఆల్కహాల్, సిగరెట్ మానేయాలి.

### ఆనందమే ఔషధం

ప్రతి ఒక్కరూ కుటుంబంతో ఉల్లాసంగా గడిపేందుకు రోజూ కొంత సమయం కేటాయించాలి. ప్రతి రోజూ శారీరక శ్రమ కోసం ఏదయినా ఇంటి పనిని ఎంచుకోవాలి. సాధ్యం కాకపోతే యోగ, మెడిటేషన్, వ్యాయామం, శారీరక శ్రమ చేస్తూ తగ్గించుకోవచ్చు. నడక, జాగింగ్, రన్నింగ్, స్విమ్మింగ్, ఆటలు, వ్యాయామాల్లో ఏది కుదిరితే దానికి గంట సేపు సమయం కేటాయించాలి.. ఎక్కువగా నిద్ర పోవాలి. వీటితోపాటు మానసిక ఒత్తిడికి గురిచేసే పనులకు, చర్చలకు దూరంగా ఉండాలి. ఎత్తుకు తగిన బరువు ఉండేలా చూసుకోవాలి..

### జీవితాన్ని మార్చుకోండి

మానసిక ఒత్తిడి వల్లే అత్యధికుల్లో అధిక రక్తపోటు పెరుగుతోంది. మానసిక ఒత్తిడి ఉద్యోగాలు చేసే పట్టణ ప్రాంత ప్రజల్లోనే కాదు గ్రామీణుల్లోనూ ఈ సమస్య పెరిగిపోతోంది. దేశ ప్రజలకు ఇబ్బంది పెడుతున్న దీర్ఘకాలిక రోగాల్లో తీవ్రమైనది హైపర్ టెన్షన్ మన దేశంలో హార్ట్ ఎటాక్ కేసుల్లో 24 శాతం హైపర్ టెన్షన్ వల్లనే వస్తున్నాయి. దేశంలోని ప్రతి ముగ్గురిలో ఒకరు హైపర్ టెన్షన్ సమస్యతో ఉన్నారు. అందుకే నాకేం కాదులే అనుకోవద్దు. పెద్దవాళ్లతోపాటు అన్ని వయసుల వారూ అప్పుడప్పుడూ బీపీ పరీక్ష చేయించు కోవాలి. దీనిని అవగాహనతోనే అధిగమించాలి.. మానసిక ఒత్తిడి లేకుండా ఆరోగ్యంగా. సంతోషంగా ఉంటే హైపర్ టెన్షన్ ఎప్పటికీ రాదు. అందుకోసం ఆహారంలోనే కాదు జీవన శైలిలోనూ మార్పులుండాలి.

## రక్షణరంగ సంస్కరణల ఏడాదిగా 2025



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత సైన్యాన్ని అత్యాధునిక సాంకేతిక పోరాట శక్తిగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో 2025లో రక్షణ రంగంలో కీలక సంస్కరణలు తీసుకువచ్చేందుకు 2025ను రక్షణ రంగ సంస్కరణల సంవత్సరంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. త్రివిధ దళాల మధ్య సయోధ్య పెంచేందుకు మరిన్ని సమీకృత థియేటర్ కమాండ్ల ఏర్పాటు దిశగా రక్షణశాఖ సంస్కరణలు చేపట్టనున్నది.

భవిష్యత్తులో జరిగే ఆపరేషన్ల అవసరాలకు తగినట్లు దళాల మధ్య సమన్వయం, సహకారం పెంపొందించడమే లక్ష్యంగా సంస్కరణలు తీసుకురానున్నది. యుద్ధ అవసరాలకు తగినట్లు వెంటనే ఆయుధాలను సమకూర్చుకోవడం, అభివృద్ధి చేయడానికి వీలుగా కీలకమైన పలు ఆయుధ కొనుగోళ్ల ప్రక్రియను సరళీకరించనున్నది. 2025లో సైబర్ సెక్యూరిటీ, అంతరిక్షం, కృత్రిమ మేధ, మెషిన్ లెర్నింగ్, హైపర్ సోనిక్ రోబోటిక్స్ రంగాలపై దృష్టి సారించనున్నది. 21వ శతాబ్దంలో ఎదురయ్యే సవాళ్ల సన్నద్ధతకు ఈ సంస్కరణలు దోహదపడుతాయి.

## చైనా హెచ్ఎంపీవీ వైరస్ ప్రభావం... రూ.12 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరి

**భారత్‌లో మూడు హెచ్ఎంపీవీ కేసులు నమోదు**

**మార్కెట్‌పై ప్రభావం చూపిన వైరస్**

**ఆసియా మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలు**




**హైదరాబాద్ పెన్ పవర్:** చైనాలో పుట్టిన హెచ్ఎంపీవీ వైరస్ కేసులు భారత్‌లో నమోదు కావడంతో స్టాక్ మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపింది. మన దేశంలో మూడు హెచ్ఎంపీవీ పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. దీంతో ఇన్వెస్టర్ల సెంటిమెంట్ దెబ్బతిన్నది. అన్ని రంగాలు కూడా అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. వైరస్‌కు తోడు ఆసియా మార్కెట్ నుంచి బలహీన సంకేతాలు, విదేశీ ఇన్వెస్టర్ల అమ్మకాలు భారీ నష్టాలను మిగిల్చాయి.మార్కెట్ భారీ నష్టాల నేపథ్యంలో ఇన్వెస్టర్ల సంపదగా భావించే బీఎస్ఈ లిస్టెట్ కంపెనీల మార్కెట్ వ్యాల్యూ దాదాపు రూ.12 లక్షల కోట్ల మేర క్షీణించింది. దీంతో బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ వ్యాల్యూ రూ.439 లక్షల కోట్లకు తగ్గింది. హెచ్ఎంపీవీ వైరస్‌కు తోడు ఆసియా మార్కెట్ల బలహీన సంకేతాల ప్రభావంతో అన్ని రంగాలు నష్టాల్లోనే ముగిశాయి.పీఎస్‌యూ బ్యాంకింగ్ రంగం 4 శాతం, మెటల్, రియాల్టీ, ఎనర్జీ, పీఎస్‌యూ, పవర్, ఆయిల్ అండ్ నేచరల్ గ్యాస్ రంగాలు 3 శాతం చొప్పున నష్టపోయాయి. బీఎస్ఈ మిడ్ క్యాప్ ఇండెక్స్ 2.4 శాతం, స్మాల్ క్యాప్ సూచీ 3 శాతం నష్టపోయాయి.

## ఒక్క విద్యార్థి కూడా లేని 2097 పాఠశాలలు

హైదరాబాద్ పెన్ పవర్:దేశంలో విద్యా వ్యవస్థ రోజు రోజుకు మరింత దిగజారిపోతున్నట్లు నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఇటీవల యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్ (యూడీఐఎస్ఈ) ప్లస్ ఒక నివేదిక రిలీజ్ చేసింది. అందులో ఆసక్తి గొలిపే వాస్తవాలు వెలుగు చూశాయి. ఒక వైపు వసతి గృహాలు, మరో వైపు గురుకులాలు ఏర్పాటు చేసి ప్రభుత్వ విద్యా విధానాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని చెప్తున్న అధికారులకు సాధారణ పాఠశాలల్లో విద్యార్థులు లేకపోవడం ఇబ్బందిగా మారుతోంది. గురుకులాల కోసం కార్పొరేట్ స్థాయిలో భవనాలను నిర్మించి పేద, మధ్య తరగతి పిల్లలకు విద్య అందిస్తోంది. ప్రైవేట్ కు ధీటుగా ప్రభుత్వ విద్యా వ్యవస్థను మారుస్తామని చెప్తున్న ప్రభుత్వాధికారులకు కొన్ని పాఠశాలలు తలనొప్పిగా మారాయి. తెలంగాణ రాష్ట్రంలో పాఠశాల విద్య మరింత దిగజారుతుందనేందుకు నిదర్శనంగా 2,000 పాఠశాలల్లో విద్యార్థులు లేరని ఖాళీ తరగతి గదులు మాత్రమే ఉన్నాయని విద్యా మంత్రిత్వ శాఖ విడుదల చేసిన తాజా (జఇమిఇ) నివేదిక చెప్తోంది. 2023-24కి సంబంధించిన జఇమిఇ ప్లస్ నివేదిక ప్రకారం.. మొత్తం 2,097 పాఠశాలల్లో ఒక్క విద్యార్థి కూడా లేదని పేర్కొంది. ఇది రాష్ట్రంలో పాఠశాల విద్య పరిస్థితిని హైలైట్ చేస్తుంది. పశ్చిమ బెంగాల్ 3,254, రాజస్తాన్ 2,167 పాఠశాలల తర్వాత జీరో ఎన్‌రోల్‌మెంట్‌లతో అధిక సంఖ్యలో పాఠశాలలతో తెలంగాణ దేశంలోనే మూడో రాష్ట్రంగా నిలిచింది. జీరో ఎన్‌రోల్‌మెంట్ ఉన్నప్పటికీ, పాఠశాలల్లో 2,000 మంది ఉపాధ్యాయులు ఉన్నారు.మొత్తం 88,429 మంది విద్యార్థులతో 5,985 పాఠశాలల్లో ఒకే ఉపాధ్యాయుడు ఉన్నాడని వెలుగులోకి వచ్చిన మరో ఆశ్చర్యకరమైన సమాచారం. 2023-24 విద్యా సంవత్సరంలో అన్ని మేనేజ్‌మెంట్ల కింద మొత్తం 72,93,644 మంది విద్యార్థులు, 3,41,460 మంది టీచర్లతో రాష్ట్రం 42,901 పాఠశాలలకు నిలయంగా మారింది. ఇంకా, ప్రభుత్వ పాఠశాలల్లో 2021-22లో 33,03,699 నుంచి 2022-23లో 30,09,212కి 2023-24 విద్యా సంవత్సరంలో 27,79,713కి తగ్గింది.రాష్ట్రంలో ప్రాథమిక పాఠశాల స్థాయి వరకు సున్నా డ్రాపౌట్ రేటు నమోదైంది. అయినప్పటికీ సెకండరీ స్థాయిలో 13.3 శాతం బాలురు, 9.5 శాతం బాలికలు పాఠశాలకు రావడం మానివేయడంతో డ్రాపౌట్ రేటు 11.4 శాతానికి పెరిగింది. పై స్థాయికి వెళ్లేందుకు విద్యార్థులు ఆసక్తి చూపడం లేదు. ఇంకా, 42,901 పాఠశాలల్లో 11.8 శాతం 10 కంటే తక్కువ విద్యార్థుల నమోదు చేసింది కేవలం 8.7 శాతం పాఠశాలల్లో మాత్రమే 500 కంటే ఎక్కువ మంది విద్యార్థులు నమోదు చేసుకున్నారు.బాలికలు, బాలురకు మరుగుదొడ్లు లేని పాఠశాలల గురించి కూడా నివేదిక పేర్కొంది. 29,383 బాలికల పాఠశాలల్లో 2,017 మరుగుదొడ్లు లేవని, మిగిలిన వాటిలో 2,277 మరుగుదొడ్లు పనిచేయడం లేదని, బాలుర విషయానికొస్తే 28,689 పాఠశాలల్లో 4,823 పాఠశాలల్లో మరుగుదొడ్లు లేవని, 2,618 పాఠశాలల్లో నిరుపయోగంగా ఉన్నాయని తెలిపింది.

## తెలంగాణలో రేవంత్ రెడ్డి రాజ్యాంగం నడుస్తోంది: కేటీఆర్

హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. కనీసం వార్డ్ మెంబర్ గా కూడా గెలవని రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి సీఎం స్థాయిలో వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యే బదులు అధికార కార్యక్రమాల్లో తిరుపతి రెడ్డి ఎలా పాల్గొంటున్నారని ప్రశ్నించారు. కల్యాణలక్ష్మి చెక్కులను ఏ అధికారంతో పంపిణీ చేస్తున్నారని నిలదీశారు. ఇలాంటివి రేవంత్ రెడ్డి అరాచక పాలనలోనే జరుగుతాయని దుయ్యబట్టారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి రాజ్యాంగం నడుస్తోందని విమర్శించారు. ప్రొటోకాల్ తో సంబంధం లేకుండా రెండు కాన్వాయ్ లు, గన్ మన్లతో విచ్చలవిడిగా తిరుపతి రెడ్డి అధికారాన్ని చెలాయిస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. కొడంగల్ కు కొత్త ఎమ్మెల్యే కావాలనుకుంటే మరోసారి ఎన్నికలు నిర్వహిస్తే సరిపోతుందని అన్నారు. ఈ కుటుంబ పాలన, రాజ్యాంగేతర వ్యవస్థ దేనికి నిదర్శనమని ప్రశ్నించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి తెలంగాణలో జరిగే విషయాలు తెలుసా? అని అడిగారు.

## చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోదీ



హైదరాబాద్ పెన్ పవర్:ప్రధాని నరేంద్రమోదీ హైదరాబాద్‌లోని చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కూడా వర్చువల్‌గా పాల్గొన్నారు. కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు.రూ.413 కోట్లతో అత్యాధునిక సాంకేతికత, సౌకర్యాలతో నిర్మించిన ఈ టెర్మినల్‌ను గత ఏడాది డిసెంబర్ 28న ప్రారంభించాల్సి ఉంది. కానీ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి కారణంగా వాయిదా పడింది.టెర్మినల్ ప్రారంభోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ... కనెక్టివిటీకి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. మెట్రో నెట్ వర్క్ వెయ్యి కిలోమీటర్లకు పైగా విస్తరించినట్లు చెప్పారు. తెలంగాణ, జమ్ము కశ్మీర్, ఒడిశాలలో కొత్త కనెక్టివిటీకి ఏర్పాట్లు జరిగాయన్నారు.చర్లపల్లి టెర్మినల్ ద్వారా సికింద్రాబాద్, కాచిగూడ స్టేషన్లపై ఒత్తిడి తగ్గుతుందన్నారు. దేశవ్యాప్తంగా హైస్పీడ్ రైళ్ల కోసం డిమాండ్ పెరుగుతోందని తెలిపారు. వందేభారత్, అమృత్ భారత్, నమో భారత్ రైళ్లను అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. దశాబ్ద కాలంలో రైల్వే కొత్త రూపు సంతరించుకుందన్నారు. రైల్వేల ఆధునీకీకరణ దేశం ముఖచిత్రాన్ని మార్చిందని వ్యాఖ్యానించారు.ఒక్కో అడుగు వేసుకుంటూ దేశంలో కొత్త పుంతలు తొక్కిస్తున్నామన్నారు. రైల్వే రంగంలో మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. ఆధునికీకరణతో పాటు ప్రయాణికులకు సౌకర్యాలు మెరుగుపరుస్తున్నామన్నారు. దేశంలోని అన్ని ప్రాంతాలకు కనెక్టివిటీ పెంచేలా కృషి చేస్తున్నట్లు చెప్పారు. వందే భారత్ రైళ్లలో స్లీపర్ వంటి సౌకర్యాలు కల్పించనున్నట్లు చెప్పారు.

## ఓల్డ్ సిటీలో ఒలంపిక్ మెడల్స్ తీసుకువచ్చే ఫుడ్ బాల్ ప్లేయర్స్





హైదరాబాద్ పెన్ పవర్: ఓల్డ్ సిటీలో ఇంత పెద్ద ఫ్లై ఓవర్ ప్రారంభించడం ఆనందంగా ఉందని చాంద్రాయణగుట్ట ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ అన్నారు. నెహ్రూ జూలాజికల్ జూ పార్క్-ఆరాంఘర్ మధ్య నిర్మించిన హైదరాబాద్‌లో రెండో అతిపెద్ద ఫ్లై ఓవర్‌ను 2025, జనవరి 6వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ ఓపెనింగ్ కార్యక్రమంలో పాల్గొన్న అక్బరుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ.. ఓల్డ్ సిటీ పరిధిలో 301 కోట్లతో సీవరేజ్ పనులు ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. వర్షం నీరు, మురుగు నీరు కలవకుండా వేర్వేరు లైన్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. గత ప్రభుత్వం ఓల్డ్ సిటీని ఇస్తాంబుల్, సింగపూర్ చేస్తామని గొప్పలు చెప్పింది.. కానీ చార్మినార్ పేడెస్ట్రియన్ ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదని విమర్శించారు. ఓల్డ్ సిటీకి ప్రతి రోజు వేల సంఖ్యలో టూరిస్ట్‌లు వస్తారని.. ఓల్డ్ సిటీని మరింత డెవలప్ చేస్తే టూరిజం పెరిగే అవకాశం ఉందని అన్నారు. ప్రభుత్వం తీసుకొస్తామన్న టూరిజం పాలసీలో మక్కా మసీదుతో పాటు ఇతర మసీదు లను కూడా చేర్చితే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఓల్డ్ సిటీలో కూడా హై రైజ్డ్ అపార్ట్మెంట్ కల్చర్ వస్తుందని.. పాతబస్తీలో కొత్త బస్టాండ్లతో పాటు మినీ బస్సులను కూడా ఏర్పాటు చేయాలని సీఎంను కోరుతున్నానని అన్నారు.గోషామహల్‌లో కొత్తగా నిర్మించనున్న ఉస్మానియా ఆస్పత్రిపై ప్రభుత్వం దృష్టిసారించి.. త్వరగా పూర్తి చేయాలని కోరారు. సిటీలో ఉన్న స్టేడియాలను పొలిటికల్ పార్టీ మీటింగ్లకు మాత్రమే కాకుండా.. స్పోర్ట్స్ యాక్టివిటీస్‌ను పెంచే విధంగా మార్పు చేయాలని సూచించారు. ఓల్డ్ సిటీ నుండి ఒలంపిక్స్‌లో మెడల్స్ తీసుకువచ్చే ఫుడ్ బాల్ ప్లేయర్స్ ఉన్నారని.. వారికి ప్రభుత్వం సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఓల్డ్ సిటీ చాలా అందమైన నగరం.. ఇక్కడ ఉండే ప్రజలంతా ప్రేమానురాగాలతో ఉంటారన్నారు. ఇక్కడ హిందూ ముస్లిం అనే తేడా లేకుండా అందరూ కలిసిమెలిసి ఉంటారని అన్నారు. నగర అభివృద్ధి కోసం ప్రభుత్వంతో కలిసి పని చేస్తామని స్పష్టం చేశారు. ఓల్డ్ సిటీకి మెట్రో రైలు తీసుకువస్తోన్న సీఎం రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా అక్బరుద్దీన్ ధన్యవాదాలు తెలిపారు.

## రేవంత్ రెడ్డికి ఢిల్లీ పెద్దలు సహకరించడం లేదు: కేఏ పాల్



హైదరాబాద్ పెన్ పవర్: తెలగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎంతో చేయాలని ఉందని... కానీ ఢిల్లీ పెద్దలు ఆయనకు సహకరించడం లేదని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తన పదేళ్ల పాలనలో రూ. 7 లక్షల కోట్లు అప్పు చేశారని... రాష్ట్రాన్ని దోచుకున్నారని విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంతో చేయాలని ఉన్నా... రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోవడం వల్ల అనుకున్నంతగా చేయలేకపోతోందని అన్నారు. తెలంగాణ అప్పు తీర్చేందుకు మాట్లాడదామని రేవంత్ రెడ్డి తనతో అన్నారని... తాను అందుకు అంగీకరించానని కేఏ పాల్ చెప్పారు. రేవంత్ వచ్చిన తర్వాత అప్పులు మరింత పెరిగాయని... దీంతో ఎన్నికల వాగ్దానాలను కూడా అమలు చేయలేకపోతున్నారని అన్నారు. రేవంత్ వాగ్దానాలు ఫెయిల్ అయ్యాయి కాబట్టే తాను రంగంలోకి దిగానని చెప్పారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కు కూడా ఎంతో చేయాలని ఉన్నప్పటికీ చేయలేకపోతున్నారని కేఏ పాల్ వ్యాఖ్యానించారు.

# బీజేపీ కొత్త అధ్యక్షుడు ఎవరు..

**హైదరాబాద్, జనవరి 6, పెన్ పవర్:** తెలంగాణ బీజేపీలో రాష్ట్ర అధ్యక్షుడి ఎంపికపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. కొత్త అధ్యక్షుడిగా ఎవరిని నియమిస్తారు? ఈ నియామకం ఎప్పుడు జరుగుతుంది? అనేది ఆశావహులతో పాటు బీజేపీ సీనియర్ నేతలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇదిలా ఉండగా మరోవైపు తెలంగాణ బీజేపీ స్టేట్ ఇంఛార్జ్ సునీల్ బన్సల్ స్వయంగా రంగంలోకి దిగడం ఇప్పుడు ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ క్రమంలో తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో సునీల్ బన్సల్ ఆ పార్టీ నేతలతో భేటీ కానున్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డితో పాటు బీజేపీ నేతలతో సునీల్ బన్సల్ వరుసగా భేటీ కావడం బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడి నియామకంపై ఆసక్తిని రేపుతోంది. తెలంగాణలో బీజేపీ గెలుపే లక్ష్యంగా జాతీయ నాయకత్వం ప్రణాళికలు రచిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర అధ్యక్షుడిగా ఎవరిని నియమిస్తే తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందని జాతీయ నాయకత్వం యోచిస్తోంది. ఆదివారం ఉదయం నుండి కూడా బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్.. వరుసగా తెలంగాణ బీజేపీ నేతలతో సమావేశం అవుతున్నారు. జాతీయ నాయకత్వం స్వయంగా తెలంగాణపై పూర్తి స్థాయిలో ఫోకస్ పెట్టింది. బూత్ కమిటీల నుండి రాష్ట్ర అధ్యక్షుడి ఎంపిక వరకు పూర్తిగా తమ కనుసన్నల్లోనే నియామకం జరిగే విధంగా ప్రణాళికలు రచించారు. ఇప్పటికే బూత్ కమిటీలు పూర్తవగా, మండల కమిటీలు దాదాపుగా అన్ని జిల్లాల్లో పూర్తి కావస్తోంది. జిల్లా కమిటీలు కూడా నియమించుకోనున్నారు. గత మూడు రోజులుగా జిల్లాలకు వెళ్లి రాష్ట్ర




నాయకత్వం అక్కడ మండల కమిటీలను పూర్తి చేసింది. జిల్లా అధ్యక్షుల ఎంపికపైన కూడా కసరత్తు నడుస్తోంది. ఇదే అంశంపై సునీల్ బన్సల్ ఆయా జిల్లాల ముఖ్య నేతలతో సమావేశం అవుతున్నారు. జిల్లా అధ్యక్షుడిగా ఎవరైతే బాగుంటుంది అనే అంశంపై అభిప్రాయాలు సేకరణ చేస్తున్నారు. ప్రతి జిల్లా నుంచి మూడు పేర్లు తీసుకుని, జిల్లా అధ్యక్షుడిగా ఒకరిని ఫైనల్ చేయనున్నారు. వచ్చే ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా పెట్టుకున్న బీజేపీ.. అందుకు అనుగుణంగా సంస్థాగత నిర్మాణం మొదలు పెట్టింది. ముఖ్యంగా 2025లో తీసుకునే నిర్ణయాలు వచ్చే అసెంబ్లీ ఎన్నికలపై ప్రభావం చూపే అవకాశం ఉండటంతో.. కచ్చితమైన నిర్ణయాలు తీసుకునేందుకు ప్రణాళికలు రచిస్తోంది బీజేపీ అగ్ర నాయకత్వం. చిన్న స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పదవులు భర్తీ చేయనుండగా.. వ్యక్తుల ఎంపికపై ప్రత్యేకంగా దృష్టి సారించారు సునీల్ బన్సల్. జిల్లా, మండల అధ్యక్షుల ఎంపికపైనా జాతీయ నాయకత్వం ఫోకస్ పెట్టిందంటే.. ఏ స్థాయిలో తెలంగాణ నాయకత్వంపై బీజేపీ హైకమాండ్ దృష్టి సారించిందో అర్థం చేసుకోవచ్చు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, సునీల్ బన్సల్, ఎన్నికల ఇంచార్జ్ అరవింద్ మీనన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రశేఖర్ తివారీలు.. పార్టీ నేతలతో సమావేశం అవుతున్నారు. జిల్లా అధ్యక్షుల ఎంపిక పూర్తి కాగానే, రాష్ట్ర అధ్యక్షుడి ఎంపికపైనా దృష్టి సారించనున్నారు. ఇప్పటికే దానిపై అభిప్రాయ సేకరణ మొదలైనట్లు తెలుస్తోంది. ఈటల రాజేందర్, బండి సంజయ్, అరవింద్, రఘునందన్ రావు, రామచందర్ రావు, మనోహర్ రెడ్డి పేర్లు బీజేపీ అధ్యక్షుడి రేసులో వినిపిస్తున్నాయి.

# గెలిచినా గుర్తింపు ఏదీ...


**హైదరాబాద్, జనవరి 6, పెన్ పవర్:** పార్టీ అధికారంలో లేకపోవడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పరిస్థితి గమ్మత్తుగా మారింది. పేరుకే ఎమ్మెల్యే కానీ ప్రజలకు, కార్యకర్తలకు ఏ పని చేసి పెట్టలేని పరిస్థితుల్లో ఉన్నారట కారు పార్టీ ఎమ్మెల్యేలు. తమ నియోజకవర్గాల్లో..హస్తం పార్టీ నేతల హవా కొనసాగుతుండటాన్ని తట్టుకోలేకపోతున్నారట. అధికార యంత్రాంగం హస్తం పార్టీ నేతలకే ప్రయారిటీ ఇస్తుండటంపై కూడా మండిపడుతున్నారు. కొందరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అయితే తమ హక్కుల కోసం న్యాయపోరాటం చేస్తున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్, కోరుట్ల, కరీంనగర్, సిరిసిల్ల నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ నేతలు ఎమ్మెల్యేలుగా ఉన్నారు. అయితే ఈ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల కంటే..ఓడిన కాంగ్రెస్ నేతల హవాను ఎక్కువ నడుస్తుందట. అధికారం చేతులు మారితే ఎలా ఉంటుందనేది ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాజకీయాలే ఓ ఉదాహరణగా కనిపిస్తోంది. దశాబ్దకాలం పాటు అధికారంలో ఉన్నప్పుడు సిరిసిల్లలో కేటీఆర్ హవా కొనసాగింది. కానీ ఇప్పుడు సిరిసిల్లలో సీన్ మారిపోయిందట. కేటీఆర్ కనుసన్నల్లోనే నడిచిన సిరిసిల్ల రాజకీయాలను..కాంగ్రెస్ నేత కేకే మహేందర్ రెడ్డి, వేములవాడ ఎమ్మెల్యే, విప్ ఆది శ్రీనివాస్ తమ గుప్పిట్లో పెట్టుకునే ప్రయత్నం చేస్తున్నారట. కేటీఆర్‌కు ప్రాధాన్యత లేకుండా చేసేందుకు నేతన్నలతో పాటుగా..కేటీఆర్ ఫాలోవర్స్‌ను తమ వైపు తిప్పుకునేందుకు ప్లాన్ చేస్తున్నారట. ఇక కరీంనగర్‌లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ లేకుండానే రివ్యూలు జరుగుతుండటం చర్చనీయాంశంగా మారింది. మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రోటోకాల్ పాటించడం లేదంటూ బీఆర్ఎస్ శ్రేణులు గరమ్ అవుతున్నాయి. ఇక హుజురాబాద్, కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కల్వకుంట్ల సంజయ్ కుమార్ మొదటిసారి ఎమ్మెల్యేలుగా గెలిచారు. నియోజకవర్గంలో తమకంటూ ఓ గుర్తింపు తెచ్చుకోవాలని తాపత్రయపడుతున్న ఈ ఇద్దరు శాసనసభ్యులకు..కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్‌లు బ్రేకులు వేస్తున్నారట. హుజురాబాద్ నియోజకవర్గంలో కౌశిక్ రెడ్డిపై పోటీ చేసి ఓడిన కాంగ్రెస్ నేత ప్రణవ్ బాబు నియోజకవర్గ రాజకీయాలను తన గుప్పిట్లో పెట్టుకునే ప్రయత్నం చేస్తున్నారట. అధికార యంత్రాంగం కూడా ప్రణవ్ బాబు చెప్పిన పనులను వెంటనే చేస్తూ..ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆదేశాలను పట్టించుకోవడం లేదట. దీంతో తన మాట వినని అధికారులపై ఆగ్రహంతో ఊగిపోతున్నారట ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి. ఇటీవల కళ్యాణ లక్ష్మీ చెక్కుల వ్యవహారంలో తన హక్కులకు భంగం కలిగిస్తున్నారంటూ కోర్టును ఆశ్రయించారు. ప్రోటోకాల్ పాటించకపోతే ప్రివిలేజ్ కమిటీకి ఫిర్యాదు చేస్తానంటూ ఎమ్మెల్యే కౌశిక్ హెచ్చరిస్తున్నా ఫలితం లేకుండా పోతుందట. ఇక కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్..? లేక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావా.. అన్నట్లుగా ఉందట పరిస్థితి. ఎమ్మెల్యేగా గెలిచిన సంజయ్ కంటే..పోటీ చేసి ఓడిన నర్సింగరావు హవానే కొనసాగుతుండటంతో బీఆర్ఎస్ క్యాడర్, లీడర్లకు ఏ మాత్రం మింగుడు పడటం లేదట. ఈ నియోజకవర్గాల్లో అటు ఎమ్మెల్యేలు, ఇటు హస్తం నేతల మధ్య అధికారులు నలిగిపోతున్నారట. కొందరు అధికారులు ఓవరాక్షన్ చేస్తుండటంతో భవిష్యత్‌లో వచ్చేది తమ ప్రభుత్వమేనంటూ హెచ్చరిస్తున్నారట బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు. పవర్ చేతులు మారితే..సీన్ ఎలా మారిపోతుందో కాంగ్రెస్ నేతల హవా చూస్తేనే అర్థమవుతుందన్న చర్చ జరుగుతోంది.

## పాస్ బుక్ లేకుండా వేల కోట్ల రుణాలు మాయలు ఇంతింతకాదయా...

**నల్గొండ, జనవరి 6, పెన్ పవర్:** రుణమాఫీ.. సాగు చేసే రైతన్నకు ఎలాంటి కష్టం రాకూడదని ప్రభుత్వం తీసుకున్న సంచలన నిర్ణయం. ఎంతో మంది రైతుల జీవితాల్లో వెలుగునింపిన ఈ నిర్ణయాన్ని.. కొందరు తమకు అనుకూలంగా మలుచుకున్నారు. ఈ సంక్షేమ పథకాన్ని అడ్డుగా పెట్టుకొని లక్షలు వెనకేసుకున్నారు. రుణమాఫీ తర్వాత ప్రభుత్వం బ్యాంకర్ల నుంచి తెప్పించుకున్న డేటాను డీకోడ్ చేస్తే సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. అసలు ఎలాంటి పాస్‌బుక్స్ లేకుండానే వేల కోట్ల క్రాప్ లోన్లను మంజూరు చేసినట్టు గుర్తించారు. ఏకంగా 9.68 లక్షల బ్యాంక్ అకౌంట్లకు సంబంధించి 13 వేల 419 కోట్ల క్రాప్ లోన్లను మంజూరు చేసినట్టు గుర్తించారు. గతేడాది రుణమాఫీ అమలు చేసిన ప్రభుత్వం.. క్రాప్ లోన్ల వివరాలు ఇవ్వాలని అప్పట్లో బ్యాంకర్లను కోరింది. అయితే ఇందులో పాసు పుస్తకాలు కూడా లేకుండా ఇచ్చిన క్రాప్‌లోన్లు ఉన్నట్టు ప్రభుత్వం గుర్తించింది. నకిలీ పాస్ బుక్స్ పెట్టి కొన్ని, ఫోర్జరీ సంతకాలతో తప్పుడు పాస్ బుక్స్ పెట్టి మరికొన్ని, అసలు పాస్ బుక్స్ కూడా లేకుండా ఇంకొన్ని రుణాలు పొందినట్టు ప్రాథమికంగా నిర్ధారించింది. అక్రమ ముఠాలతో పాటు కొందరు బ్యాంక్ అధికారులు కుమ్మక్కైలో వేల కోట్ల క్రాప్‌లోన్లను కొల్లగొట్టినట్టు గుర్తించింది. ఈ అక్రమ పంట రుణాలపై ప్రభుత్వం ఇంటర్నల్‌గా ఎంక్వైరీ చేయిస్తున్నట్టు సమాచారం. బ్యాంకులు కూడా ఏ మేనేజర్ ఉన్నప్పుడు ఆ క్రాప్లోన్లు మంజూరు చేశారనే దానిపై వివరాలు తీస్తున్నట్టు తెలిసింది. ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందన్న ధైర్యంతోనే అక్రమార్కులు బ్యాంకర్ల కలిసి ఈ తరహా దోపిడికి పాల్పడుతున్నట్టు తెలుస్తోంది. లక్ష పంట రుణం తీసుకుంటే, అందులో 60:40 రేషియోలో అక్రమార్కులు, బ్యాంకర్లు పంచుకుంటున్నారు. ఇటీవల రుణమాఫీ సందర్భంగా ప్రభుత్వం లబ్ది పొందిన రైతులకు మెసేజ్ పంపించడంతో క్రాప్ లోన్ తీసుకోకున్నా తమకు మెసేజ్ వచ్చిందని కొందరు చెప్పడంతో ఇలాంటి అక్రమాలు వెలుగులోకి వచ్చాయి.'32 బ్యాంకులు, 3 వేల 992 బ్రాంచ్‌ల నుంచి పంట రుణాల వివరాలు సేకరిస్తే వేల కోట్లు ఉన్నట్టు తేలింది.

## భార్యాభర్తలిద్దరూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగులే.. చిన్న పిల్లలను వదిలేసి ఆత్మహత్య చేసుకున్నారు..






**సంగారెడ్డి పెన్ పవర్:** భార్యాభర్తలిద్దరూ బాగా చదువుకున్న వ్యక్తులే. తెలివితేటలతో ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. హైదరాబాద్ లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేసుకుంటూ మంచిగా సంపాదించుకుంటున్నారు. కుటుంబ కలహాలు పచ్చని ఆ సంసారాన్ని శోకసంద్రంలోకి నెట్టేశాయి. ఇద్దరి పిల్లలకు తల్లిని, తండ్రిని దూరం చేశాయి. భార్యాభర్తల మధ్య మనస్పర్థల కారణంగా ఆ సాఫ్ట్‌వేర్ కపుల్ ఆత్మహత్యకు పాల్పడింది. అమీన్ పూర్ లోని ఇంట్లో ఉరి వేసుకుని ఆ దంపతులిద్దరూ చనిపోయారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే.. సందీప్, కీర్తి ఇద్దరూ హైదరాబాద్‌లో సాఫ్ట్ వేర్ ఉద్యోగులుగా పని చేస్తున్నారు. ఇద్దరికీ మంచి జీతాలే వస్తున్నాయి. ఇద్దరూ పని చేసే కంపెనీలు కంపెనీల్లోనే. ఇద్దరిదీ వరంగల్ జిల్లానే.. ఆత్మహత్య కారణాలు ఏంటనేది స్పష్టంగా తెలియరాలేదు. కుటుంబ సమస్యలు, కుటుంబ కలహాలతోనే ఆత్మహత్య చేసుకుని ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు. సందీప్, కీర్తి కుటుంబ సభ్యులు, బంధువులను విచారిస్తేనే.. కారణం ఏంటనే విషయం స్పష్టత వస్తుందని పోలీసులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ జంటకు ఐదేళ్ల క్రితం పెళ్లయ్యింది. మూడేళ్ల కుమార్తె, 14 నెలల కొడుకు ఉన్నారు. పిల్లలను వదిలేసి.. వీళ్లు ఆత్మహత్య చేసుకోవటంతో.. ఆ పిల్లలను చూసినోళ్లను కంటతడి పెడుతున్నారు. అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బంధం కొమ్ములో సందీప్, కీర్తి ఉంటున్నారు. పోస్ట్ మార్టం అనంతరం వరంగల్ జిల్లాలోని సొంతూరికి సందీప్, కీర్తి మృతదేహాలను తరలించనున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# చైనాలో కొత్త వైరస్... తెలుగు రాష్ట్రాలు అలెర్ట్

**హైదరాబాద్, జనవరి 6, పెన్ పవర్:** చైనాలో పుట్టిన మరో కొత్త వైరస్ ప్రచంచాన్ని భయపెడుతోంది. ఇప్పటికే చైనాను గడగడలాడిస్తోంది. వైరస్‌తో ఇప్పటికే చైనాలో అనేక మంది ఆస్పత్రులపాలయ్యారు. మరణాలు కూడా సంభవిస్తున్నాయి. అయినా చైనా కనీసం విషయం బయటకు చెప్పడం లేదు. ఇప్పటికే 2019లో చైనాలోని వూహాన్ ల్యాబ్‌లో పుట్టిన కరోనా వైరస్ కారణంగా ప్రపంచ దేశాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఆర్థికంగా నష్టపోయాయి. లక్షల మంది చనిపోయారు. కోట్ల మంది వైరస్ బారిన పడ్డారు. కొత్తగా పుట్టిన హ్యూమన్ మెటానిమో వైరస్ మరో కారోనాలా మాచే అకాశం ఉండడంతో ప్రపంచ దేశాలు అలర్ట్ అవుతున్నాయి. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ కూడా ఇప్పటికే కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కూడా అప్రమత్తమైంది ప్రజలకు కీలక హెచ్చరిక జారీ చేసింది. హెచ్‌ఎంపీవీ ఒక సాధారణ శ్వాసకోశ వైరస్. ఇది శీతాకాలంలో జలుబు, ఫ్లూ వంటి లక్షణాలకు కలిగిస్తుంది. చిన్న పిల్లలు, వృద్ధుల్లో వైరస్ ప్రభావం ఎక్కువగా ఉంటుంది.



**తెలంగాణలో కేసులు లేవు..**

ఇదిలా ఉంటే.. తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇప్పటి వరకు రాష్ట్రంలో ఒక్క కేసు కూడా నమోదు కాలేదని రాష్ట్ర ఆరోగ్య శాఖ తెలిపింది. 2024, డిసెంబర్‌లో శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్ల డేటాను విశ్లేషించగా, 2023తో పోలిస్తే గణనీయమైన పెరుగుదల కనిపించలేదుని పేర్కొంది. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్లను నివారించేందుకు పలు జాగ్రత్తలు తీసుకోవాలని ఆరోగ్య శాఖ సూచించింది.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు..**

దగ్గుతున్నప్పుడు లేదా తుమ్ముతున్నప్పుడు నోటిని, ముక్కును రుమాలుతో లేదా టిష్యూతో మూసుకోవాలి.

సబ్బు లేదా ఆల్కాహాలిక్ ఆధారిత శానిటైజర్‌తో తరచూ చేతులు కడుక్కోవాలి.

గుంపులుగా ఉండే ప్రదేశాలకు దూరంగా ఉండాలి.

జ్వరం, దగ్గు, తుమ్మలు వంటి లక్షణాలు ఉంటే.. బహిరంగ ప్రదేశాలకు వెళ్లడం నివారించాలి.

నీరు ఎక్కువగా తాగాలి. పోషకాహారం తీసుకోవాలి.

శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్లు తగ్గేందుకు గదులు బాగా గాలి పీల్చుకునేలా చూసుకోవాలి. అస్వస్థతకు గురైతే ఇంట్లోనే ఉండి ఇతరులను కలవొద్దు.

చేయకూడనివి..

**చేతులు కలపడం..**

టిష్యూ పేపర్ లేదా రుమాలును పునర్వినియోగం చేయడం.

అనారోగ్యంతో ఉన్న వ్యక్తులతో సన్నిహితంగా ఉండొద్దు.

కళ్లు, ముక్కు, నోటిని తరచూ తాకొద్దు.

బహిరంగ ప్రదేశాల్లో ఉమ్మరాదు.

డాక్టర్ సూచనల మేరకు ఇన్‌ఫెక్షన్లకు మందులు వాడాలి.

## 26 నుంచి కొత్త రేషన్ కార్డులు



**వరంగల్, జనవరి 6, పెన్ పవర్:**లంగాణ ప్రజలకు ఇదొక సువర్ణవకాశం. ఎన్నేళ్ల నుండో మీ ఎదురుచూపులకు ఫుల్ స్టాప్ పడనుంది. ఆ ఒక్కటి లేక మీరు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. అందుకే తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. మీరు అర్హులైతే ఈ విషయం తెలుసుకోండి. మిస్ మాత్రం కావద్దు. ఎందుకంటే మళ్లీ ఎప్పుడో ఈ అవకాశం రావచ్చు. సీఎం రేవంత్ రెడ్డి అధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అధికారులు సిద్దమవుతున్నారు. ఏ పథకం వర్తించాలన్న ఈ ఒక్కటి ప్రామాణికం కాబట్టి, అర్హత ఉంటే చాలు దరఖాస్తు చేసుకోండి.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే ఏ పథకం వర్తించాలన్న, రేషన్ కార్డు తప్పనిసరని మనందరికీ తెలుసు. రేషన్ కార్డు ఉంటే నెలవారీ రేషన్ ఒక్కటే కాదు, పింఛన్ ఇలా ఒకటి కాదు ఎన్నో పథకాలతో లబ్ది పొందవచ్చు. అర్హత ఉండి కూడ రేషన్ కార్డు లేని వారు ఎందరో ఉన్నారు. వారి సమస్యలను గుర్తించిన సీఎం రేవంత్ సర్కార్, కీలక నిర్ణయం తీసుకుంది. అయితే మొన్నటి వరకు నూతన రేషన్ కార్డులు అందజేస్తారా లేదా అన్నది ప్రజలకు ఉన్న అనుమానం. కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం ఇచ్చిన మాటకు కట్టుబడి గుడ్ న్యూస్ చెప్పేశారు.సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ నెల 26 నుండి కొత్త రేషన్ కార్డులు ఇచ్చేందుకు ప్రక్రియ మొదలవుతుందన్నారు. అర్హత ఉన్న ఏ ఒక్కరికీ అన్యాయం జరగదని సీఎం అన్నారు. సీఎం మాటతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఇప్పటికే ఆయా జిల్లాల కలెక్టర్ లు సంబంధిత అధికారుల ద్వార ఎన్ని కుటుంబాలకు నూతన రేషన్ కార్డులు అవసరమో ఆరా తీశారు. అయితే ఈ నెల 15 నుండి రేషన్ కార్డుల మంజూరుకు దరఖాస్తులు స్వీకరించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గ్రామసభలు నిర్వహించి దరఖాస్తులను స్వీకరిస్తారని సమాచారం.ఏ పథకం వర్తించాలన్న రేషన్ కార్డు ప్రామాణికం కాబట్టి, అర్హులు ఎప్పటికప్పుడు రెవిన్యూ అధికారుల ద్వార సమాచారం తెలుసుకొని దరఖాస్తులు సమర్పించాల్సి ఉంది. ఎందుకంటే మళ్లీ మళ్లీ అవకాశం రాదు కాబట్టి, ప్రభుత్వం కల్పించిన బృహత్తర అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ కోరుతోంది. మరి మీరు అర్హులైతే దరఖాస్తు చేసేందుకు సిద్దం కండి!

## తెలంగాణలో 55 శాతం బీసీలే...




**హైదరాబాద్, జనవరి 6, పెన్ పవర్:** బీసీలకు రాజ్యాధికారం ఇవ్వాల న్నది కాంగ్రెస్ నినాదం. దాని ప్రకారం అడుగులేస్తోంది. తన యాత్రలో కాంగ్రెస్ అగ్రనేత రాహల్‌గాంధీ పదేపదే ఈ విషయాన్ని నొక్కి వక్కానించారు. అంతేకాదు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కుల గణన చేపట్టింది. గతేడాది నవంబర్‌లో రేవంత్ సర్కార్ తెలంగాణ వ్యాప్తంగా కులగణన చేపట్టింది. ఇందులో ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి.దేశ జనాభాలో అధికంగా ఉన్న బీసీలకు చట్టసభల్లో అడుగుపెట్టే ఛాన్స్ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నినాదం. దీన్ని నెరవేర్చాలంటే కచ్చితంగా దేశవ్యాప్తంగా జనాభా గణనతోపాటు కుల గణన చేపట్టాలని డిమాండ్ చేస్తోంది. పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ ఈ నినాదాన్ని ప్రజల్లో తీసుకెళ్లారు. కాంగ్రెస్ ఎత్తుకున్న ఈ నినాదాన్ని కొన్ని ప్రాంతీయ పార్టీలు అందిపుచ్చుకున్నాయి. ఈ క్రమంలో పలు రాష్ట్రాలు కుల గణన సైతం చేశాయి. రిపోర్టు మాట కాసేపు పక్కనబెడదాం.ఏడాది కిందట తెలంగాణలో రేవంత్ సర్కార్ అధికారంలోకి వచ్చింది. గత నవంబర్‌లో రాష్ట్రవ్యాప్తంగా కుల గణన చేపట్టింది. ఈ సర్వేలో ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చినట్టు ప్రభుత్వ వర్గాల నుంచి ఓ వార్త బయటకు వచ్చింది. రాష్ట్ర జనాభాలో 55 శాతం బీసీలేనట. మరో 45 శాతం ఎస్టీ, ఎస్సీ, ఓసీ ఉన్నట్లు తేలింది. దీనికి సంబంధించిన నివేదికను రాష్ట్ర ప్రణాళిక సంఘం రెడీ చేసిందని సమాచారం.ఈ సర్వేను ఆపేందుకు విపక్షాలు తీవ్ర ప్రయత్నాలు చేశాయి. చివరకు న్యాయస్థానాన్ని ఆశ్రయించాయి. అన్ని అడ్డంకులు అధిగమించి సర్వే చేపట్టింది రేవంత్ సర్కార్. మొత్తం కోటి 17 లక్షల 47 వేల ఇళ్లకు స్టిక్కర్లు వేశారు. అందులో 98 శాతం వరకు వివరాలు సేకరించినట్టు వెల్లడించింది ప్రభుత్వం. దీనికి సంబంధించిన రిపోర్టును రేపో మాపో ప్రభుత్వం వెల్లడించనుంది.సీఎం రేవంత్ అధ్యక్షతన శనివారం సచివాలయంలో కేబినెట్ సమావేశం జరగనుంది. ఇందులో కులగణన సర్వే నివేదికపై చర్చించే అవకాశమున్నట్లు ప్రభుత్వ వర్గాల నుంచి బలంగా వినిపిస్తోంది. ఫిబ్రవరిలో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని సర్కార్ భావిస్తోంది. ఇవాళ జరగనున్న కేబినెట్‌లో మొత్తం 18 అంశాలు అజెండాలో ఉన్నట్లు సమాచారం. అందులో కులగణన కూడా ఉన్నట్లు తెలుస్తోంది.ఇక రాజకీయ పార్టీల విషయానికొద్దాం. రేపో మాపో స్థానిక సంస్థలకు నోటిఫికేషన్ వెలువడునున్న నేపథ్యంలో పార్టీలు యాక్టివ్ అయ్యాయి. వారం రోజులుగా బీసీల మంత్రాన్ని జపిస్తున్నాయి పార్టీలు. ఓ అడుగు ముందుకేసిన బీఆర్ఎస్.. స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ తెరపైకి తెచ్చింది.గడిచిన పదేళ్లు బీఆర్ఎస్ ఏం చేసిందంటూ అధికార పార్టీతోపాటు మేధావుల నుంచి కౌంటర్ల మీద కౌంటర్లు పడిపోతున్నాయి. గతంలో ఉన్న రిజర్వేషన్లు తగ్గించిన ఘనత బీఆర్ఎస్‌కే చెల్లుతుందని కుండబద్దలు కొడుతున్నాయి.ఇక బీజేపీకి దగ్గరకు వద్దాం. బీసీని ప్రధానిమంత్రి చేసిన ఘనత బీజేపీకే దక్కుతుందం టూ ఆ పార్టీ నేతలు మీడియా ముందు ఒకటే రీసౌండ్. అలాంటప్పుడు కుల గణన చేయడానికి ఎందుకు వెనుకాడుతోందని విపక్షాల నుంచి ప్రశ్నలు రైజ్ అవుతున్నాయి. అయినా కులగణనపై ప్రధాని మీన మేషాలు లెక్కిస్తున్నారు. మొత్తానికి కులగణన అంశం ప్రధానికి కంటి మీద కునుకులేకుండా చేస్తోంది.